517) దేశాక్షి / ఝుంఝూటి

ప|| కనియుండి భ్రమసితి గట్టా నేను । యెనలేక గురియై నిట్టే నేను ॥

చ|| తోలునెముకలు గట్టి దొరనంటూ మురిసెను । ఆలుబిడ్డలమరగు ఆహా నేను ।
గాలి యావటించుకొని కాలములు గడపేను । వోలి బుణ్యపాపమందు వోహో నేను ॥

చ|| వంటివంక బదుకంతా మదయించి మురిసెను । ఇంటిముంగిటనే వుండి యిహీ నేను ।
వొంటివాడనైవుండి వూరగలవెల్లా గోరే । వొంటినయాసలతోడ నూహూ నేను ॥

చ|| నూలికోక గట్టువడి నున్ననై నే మురిసేను । యీలాగు నాబదుకెల్ల యేహీ నేను ।
పాలించి శ్రీవేంకటాద్రిపతి నాకు గలుగగ । ఆలరినై గెలిచితి హైహై నేను ॥